1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | జూన్ 19. 2024 | www.navatelangana.com

కలెక్టర్ శుభాకాంక్షలు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గా ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి మంగళవారం కలెక్టరేట్ లో కలిసిన జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ ఈ.ఓ రాఘవేంద్రరావు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు,ఉద్యోగులు నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- జడ్చర్ల

అంత్యక్రియలకు అనిరుద్ యువసేన ఆర్థిక సహాయం. జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో పేర్క కృష్ణయ్య అనారోగ్యం కారణంగా మరణించారు. కృష్ణయ్యది పేద కుటుంబం ఆయనకు మగ పిల్లలు లేరు విషయం తెలుసుకున్న అనిరుద్ యువసేన నాయకులు అంత్యక్రియల కోసం రూ. ఐదు వేల ఆర్థిక సహాయాన్ని ఆయన భార్యకు అందజేశారు. ఈ యొక్క ఆర్థిక సహా యం అందజేసిన వారిలో నాయకులు మానుక రాజు, సంజీవ్ కుమార్, పేర్క కృష్ణయ్య పేర్కా శ్రీశైలం ఉన్నారు.



కలెక్టరుకు కొత్వాల్ శుభాకాంక్షలు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ బి. విజయేంద్ర బోయి కలిసి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ ,జహీర్ అక్తర్, ఆవేజ్,సాయిబాబా,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన నాయకునికి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్ర టీఆర్ఎస్ నాయకుడు కేతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలు బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బస్టాండ్ కూడాలి వద్ద మంగళవారం జన్మదిన వేడుకలు కార్యకర్తలు అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,జడ్పీటీసీ జరుపుల కళ్యాణి. డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటచారి, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి. మోతీగనాపూర్ ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి, నేరాలపల్లి ఎంపీటీసీ లింగు నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, శ్రీధర్ గౌడ్, కేతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ రావు, వివిధ గ్రామాల నుంచి గిరిజనులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాజాపూర్ మండలం కుర్ర తండా కు చెందిన హథిరాం జన్మదిన వేడుకలు హిల్ పార్క్ ఆవరణలో ఘనంగా జరిగాయి పలువురు గిరిజన నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నూతన విద్యా విధానానికి శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ- జడ్చర్ల

ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కానుక జడ్చర్ల నియోజకవర్గంలోని నూతన విద్యా విధానానికి శుభాకాంక్షలు తెలిపి షూలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా నా సొంత నిధులతో జడ్చర్ల నియోజకవర్గంలోని 274 ప్రభుత్వ పాఠశాలలోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ చేస్తానని తెలిపారు.మీడియా సమావేశం ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని అన్నారు.పార్లమెంట్ ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 తారీకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా జరుగుతది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తామని తెలిపారని అన్నారు.అసెంబ్లీ ఎలక్షన్ కంటే ముందు నేను పాదయాత్ర చేస్తూ జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ షఉలు ఇప్పిస్తానని చెప్పినట్లుగా నేడు నియోజకవర్గంలోని 274 పాఠశాలలోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ షఉ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆగస్టు చివరి లోగా మా కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను కమిటీలుగా వేసి ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాల వెళ్లి విద్యార్థుల సైజులు తీసుకొని విద్యార్థులకు షఉలు పంపిణీ చేస్తామని అన్నారు.తొందర్లోనే ఆ టీవీలను పాఠశాలలో అమర్చి విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి,ఆన్లైన్ క్లాసులు వినడానికి ఉపయోగపడేలా చేస్తామని అన్నారు.

నేడు జిల్లా సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ మహబూబ్ నగర్

సీఐటీయూ జిల్లా కార్యాలయం జూన్ 19న మహబూబ్ నగర్ సీఐటీయూ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నమని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సీఐటీయూ అనుబంధ సంఘాలైన గ్రామపంచాయతీ, మున్సిపల్,అంగన్వాడీ,ఆశా, మధ్యన భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లు , హమాలీలు ,భవన నిర్మాణ కార్మికులు పెయింటర్స్ టైల్స్ అండ్ గ్రానైట్స్, ప్లంబర్స్ ,ఉద్యోగ సంఘాలైన మెడికల్ అండ్ హెల్త్, ఎల్ఐసి ,పోస్టల్, టెలికం తదితరంగాల్లోని కార్మిక నాయకులు మండల కమిటీ సభ్యులు స్థానిక రిజిస్టర్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ,రాష్ట్ర జిల్లా వ్యాప్త రంగాల అధ్యక్ష కార్యదర్శులు తప్పనిసరిగ సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. ఇందులో కీలకమైన భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించి ఆందోళన కార్యక్రమాల రూపొందిస్తారని తెలిపారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్మికులకు 8 నెలలుగా జీతాలు రావడంలేదన్నారు.ఆశ,అంగన్వాడీ తదితర రంగాల్లో రకరకాల సమస్యలు పెండింగ్ ఉన్నాయని వీటి పరిష్కారం కోసం పోరాటాలు చేపట్టాల్సిందని తెలిపారు.

పంతుళ్లు రారు..
పాఠాలు చెప్పారు ?

- ఏడు తరగతులకు 8 మందే విద్యార్థులు
- 10 దాటిన పాఠశాలకు రాని ఉపాధ్యాయులు
- వల్లపు రావుపల్లి లో ఏడు మంది ఉపాధ్యాయులను కలెక్టర్ సస్పెండ్ చేసిన మారని ఉపాధ్యాయుల తీరు
- పర్యవేక్షణ లోపంతోనే ఉపాధ్యాయుల ఇష్టా రాజ్యం
- సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాం : ఎంఈఓ మంజుల దేవి



గుల్లోని కుంట తండాలో 10 గంటలు దాటిన తెరువని పాఠశాల

నవతెలంగాణ-మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతిస్తూ పాఠశాల ప్రారంభం కాకముందే ఎన్నో నిధులు కేటాయించి పాఠశాలలను బలోపేతం చేస్తుంటే ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలకు వచ్చి పోతున్నారు. మంగళవారం నవ తెలంగాణ వాడియాల, తమడకుంట తండా, వేముల, గొల్లోనికుంట తుల్జా నాయక్ తండ, లాక్యతండ, సింగం దొడ్డి, దోనూర్, వస్పుల, రాణి పేట పాఠశాలలను పరిశీలించారు.ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం కాగా కొన్ని గ్రామాలల్లో ఉపాధ్యాయులు పాఠశాలకి రాకుండా డుమ్మ కొడుతున్నారు. పాఠశాల ప్రారంభం నుండే ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ప్రభుత్వం వేల రూపాయలు ఖర్చుపెట్టి అందిస్తుంటే ఉపాధ్యాయులు వేల రూపాయలు జీతాలు తీసుకుంటూ పాఠశాలలకు వస్తున్నామా లేదా అనే తీరుగా వచ్చిపోతున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 10 గంటలు దాటిన పాఠశాలకు ఉపాధ్యాయులురారు, విద్యార్థులు లేరు మండలంలోని వేముల గ్రామంలో ఏడు తరగతులకు నలుగురు ఉపాధ్యాయులు ఉండగా ఎనిమిది మంది విద్యార్థులు హాజరైనారు. 5 వ తరగతిలో ఒకే విద్యార్థి హాజరైనారు. గొల్లోని కుంట, తుల్జా నాయక్ తండాలలో 10:00 దాటిన పాఠశాల తెరువలేదు రాణిపేట పీఎస్ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒక ఉపాధ్యాయురాలు హాజరైనారు. పర్యవేక్షణలోపంతోనే ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా విధులకు హాజరం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తీరుపై మండి పడు తున్నారు. ఒక పక్క ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నామని చెప్తున్న కొంతమంది ఉపాధ్యాయులకు తీరు చూస్తే ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపియాలంటేనే మా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే చదువు వస్తుందా రాదని విద్యార్థుల తల్లి దండ్రులకు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక, బుక్కులు కొనలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేస్తామని చెప్పడంతో చాలామంది ప్రభుత్వ పాఠశాల వైపే విద్యార్థుల తల్లిదండ్రులు ముగ్గుసూపతున్నారు. కానీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరు కావడంతో విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలపై సన్నగిల్లుతున్నారు. ప్రతి మండలానికి మండల విద్యాధికారి ఉంటే ఉపాధ్యాయులు సమయపాలన పర్యవేక్షణ చూసేవారు కానీ ,ఇంచార్జీలతో మండల విద్యాధికారులను నియ మించడంతో ఉపాధ్యాయుల సమయపాలనపై పర్యవేక్షణ లోపంతో ఉపాధ్యాయులు ఇష్టం వచ్చినట్లు పాఠశాలకు హాజరవుతున్నారని ఉపాధ్యాయులు తీరుపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్ మండలంలోని వల్లపురావుపల్లి పాఠశాలలో ఉపాధ్యా యులు సమయపాలన పాటించడం లేదని జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో ఒకే పాఠశాలలో ఏడు మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినా ప్రభుత్వ పాఠ శాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల తీరు మారడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వేముల పాఠశాలలో ఒక్క విద్యార్థిని హాజరు



సమయపాలని పాటించని ఉపాధ్యాయులపై శాఖ పరంగా చర్యలు తీసుకుంటా

విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేదే లేదని పాఠశాలలకు రాణి ఉపాధ్యాయులపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు.

ఎంఈఓ -మంజులదేవి

మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ- జడ్చర్ల

మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ అన్నారు. మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) స్థానిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలిసి వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్ప చెప్పకుండా ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే గారికి తెలిపినారు,అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పిఆర్సీలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలన్నారు. అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ గారినీ ఆదేశించాలని తెలిపారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినందున ఎమ్మెల్యే స్పందిస్తూ,రాబోయే2,3 రోజులలో మున్సిపల్ కార్మికుల తో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకొని మీ యొక్క సమస్యలన్నీ సంపూర్ణంగా వింటూ మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాద్మి శివకుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మీనాజుద్దీన్ , నిత్యానందం, యూనియన్ నాయకులు, కార్మికులు, జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్,పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కే కృష్ణ, ఉపాధ్యక్షులు, అలివేలు, అంజమ్మ,కేశవులు, విజయకుమార్, ఫిట్టర్ యాదయ్య, ఎలక్ట్రీషియన్ కరీమ్, వాటర్‌మెన్, వెంకటయ్య, చంద్రమౌళి, బెల్లం జయమ్మ,అనురాధ, అనూష,అరుణ, కార్మికులు అందరూ పాల్గొన్నారు.



టీమ్ వర్క్ గా సమన్వయంతో పని చేయాలి

- కలెక్టర్ బి.విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు టీమ్ వర్క్ తో పని చేయాలని, కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని నూతన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు.మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో వివిధ శాఖల జిల్లా అధికారులతో నూతన జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ,సమస్యలు ఆయా శాఖల వారీగా అధికారులు సమావేశం లో వివరించారు.అన్ని శాఖల అధికారుల సహకారం తో జిల్లాను అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు లో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.ప్రజా వాణి ద్వారా ప్రజల నుండి వచ్చే దరఖాస్తులు పరిష్కరించడం లో గుణాత్మకంగా సమస్యలు పరిష్కారం చూపాలని అన్నారు. వర్షాలు పడుతున్నందున వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసు కోవాలన్నారు. పారిశుధ్యం, వ్యాధుల నివారణకు అన్ని ముందస్తు కార్యక్రమాలను కార్యాచరణ ప్రణాళిక ననుసరించి చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా వానా కాలం సాగు పంటల విస్తీర్ణం,పంటల సాగు, ఎరువులు,విత్తనాల సరఫరా గురించి జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి వివరించారు. విత్తనాలు, ఎరు వుల సరఫరా గురించి ప్రతి రోజు రిపోర్ట్ చేయాలని సూచించారు.విద్యా శాఖ ద్వారా పాఠ శాలలు ప్రారంభం కాగానే ఒక జత యూనిఫాం,పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు సరఫరా చేసినట్లు,అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో అత్యవసర రిపేర్ పనులు 5 రకాల పనులు చేపట్టినట్లు,మొదటి ,రెండవ దశలో 642 పాఠశాలల్లో పనులు చేపట్టి నట్లు తెలిపారు.మొదటి దశలో చేపట్టిన 490 పాఠశాలల్లో పనులు పూర్తి కావచ్చినట్లు తెలిపారు.రెండవ దశలో 152 పాఠశాలల్లో పనులు పురోగతి లో నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.ఎస్సీ.అభివృద్ధి శాఖ, ఎస్టీ.,బీసీ., మైనార్టీ,ఇంటర్ మీడియర్ విద్య,వైద్య ఆరోగ్య శాఖ,పౌర సరఫరాల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,పరిశ్రమల శాఖ,మిషన్ భగీరథ, మున్సిపాలిటీలు ,గనులు,భూ గర్భ శాఖ, వివిధ శాఖల వారీగా వివరించారు.ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ఆయా శాఖల వారీగా ప్రతి నెల రెగ్యులర్ గా నిర్వహించే సమావేశాలు నిర్వహించి సమీక్ష చేయాలని అన్నారు.శాఖల వారీగా కార్యక్రమాల అమలు సమీక్ష చేయడం జరుగుతుందని వివరించారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీట్ అవకతవకలు పై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్
- నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ(ఎన్.టి.ఎ) ను రద్దు చేయాలి



నవతెలంగాణ-గండీడ్ /మహమ్మదాబాద్

మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ జూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడుతున్న సమయంలో,నీట్‌పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ(ఎన్.టి.ఎ) ప్రకటించింది. ముందుగా జూన్ 14న అని ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.ప్రధానంగా ఎన్.టి.ఎ ను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గత పరీక్షలలో ఎన్‌టి.ఎ.చేసిన ఘోర తప్పిదాలను, అవకతవకలు మళ్ళీ పునారవృతం అవుతున్నాయన్నారు.ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తోంది.(ఎన్.టి.ఎ)ని రద్దు చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లాసహాయ కార్యదర్శి నందు మండల నాయకులు, మధు సుదన్ రెడ్డి, మహ్మదాబాద్ నాయకులు రవి,కేశవులు,వేణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మోటూరి హనుమంతరావుకు ఘన నివాళి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్వతంత్ర సమరయోధుడు ఆంధ్ర ప్రదేశ్ తొలి తరం కమ్యూనిస్టు ఉద్యమ నేత మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి సందర్భంగా అయనకు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో కమ్యూనిస్టు ఉద్యమ నేత మోటూరు హనుమంతరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్,కార్యదర్శివర్గ సభ్యులు వి.పద్మ,చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు తొలితరం నేతమోటూర్ హనుమంతరావు విద్యార్థి దశలోనే ఉద్యమంలో పాల్గొన్నాడని అన్నారు. స్వతంత్ర పోరాటంలో అభ్యుదయ మార్గాలలో పయనించి అనేక ఉద్యమాలు నిర్మించారని గుర్తుచేశారు. సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ,కేంద్ర కమిటీ సభ్యునిగా, పొలిట్ బ్యూరో సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా , రాజ్యసభ సభ్యుడిగా, ప్రజావాణిలో ప్రజా సమస్యలపై పోరాటం చేశారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో త్వరగా జూరాల ప్రాజెక్టు నిర్మాణం చేయాలని అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలని తయారు చేయడంలో ఎంతో కష్ట పడేవారు అన్నారు ప్రజాశక్తి దినపత్రిక వ్యవస్థాపక సంపాదకుడిగా అనేక సంవత్సరాల పాటు పనిచేశారని అన్నారు అలాంటి నాయకున్ని పార్టీకర్తలు ప్రజలు ఎల్లప్పుడు గుర్తించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు భరత్ సురేష్ భగవంతు బుర్రి భాస్కర్ నాగరాజు రేణుక పాల్గొన్నారు



సమయపాలన పాటించని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ



నవ తెలంగాణ -మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై వారం రోజులు గడుస్తున.... మిడ్జిల్ మండల కేంద్రంలోని చాలా గ్రామాలలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదు. కొంతమంది పాఠశాలకు రావడం లేదు, సమయ పాలన పాటించని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ఎమార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నూటికి 90 మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులే చదువుకుంటున్నారు. పేద విద్యార్థులకు చదువు నేర్పని ఉపాధ్యాయులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పాఠశాలకు రాని విద్యార్థులను గ్రామాలలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రభుత్వం చేపట్టినటువంటి బడిబాట కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం లేదంటే వీరు చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది....ప్రభుత్వం ఇచ్చే జీతాలను తీసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల పైన పిల్లలపైన ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి ఉపాధ్యాయుల పైన తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమయం పాలను పాటించని ఉపాధ్యా యులపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ఉపాధి కూలీలకిచ్చిన హామీలను అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు

నవతెలంగాణ- జడ్చర్ల

ఉపాధి కూలీలకు పెండింగ్ కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని, ఉపాధి కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉపాధి కూలీలకు పెండింగ్ కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. మెట్ల విధానాన్ని కొనసాగించాలన్నారు. సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామకాలు చేపట్టాలని, పని దినాలు 200 రోజులు పెంచాలని, 600 రూపాయలు కూలి ఇవ్వాలని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని ఉపాధి కూలీలను కార్మికులుగా గుర్తించాలని ఇవ్వాలన్నారు. రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో వేతనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వడం లేదని అందులో భాగంగా ఉపాధి కూలీలను పనికి దూరం చేసే దుర్మార్గపు చర్యకు ఈ యొక్క ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని ఆయన అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఉపాధి కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 150 రోజులు పని దినాలు 400 రూపాయలు వేతనం ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు కల్పించాలని వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలన్నారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్, కడియాల మోహన్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం ,కూలీ డబ్బులు, పనిముట్లు సరఫరా చేసే విషయంలో ఈజీఎస్ సంబంధిత అధికారులు బాధ్యత వహించి సక్రమంగా అమలు జరిగేలా చూడాలనిన్నారు. జిల్లా మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు కూలి డబ్బులు చెల్లించని యెడల జిల్లా ఉపాధి పీడీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలను సమీకరించి ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోపే నర్సింలు, సహాయ కార్యదర్శి బి జయరాములు, ఇ యాదయ్య, కొప్పెట యాదయ్య,ఉపాధి కూలీలు బాలమని,అంజమ్మ, చంద్రకళ, దేవిగమ్మి ,ముత్యాలు ,మన్ని, సత్యమ్మ, సుక్కమ్మ, పిట్టె లక్ష్మమ్మ ,శాంతమ్మ నరసింహులు, శ్యామలమ్మ, ఎల్లమ్మ, బాలమ్మ, అనసూయ ,లలిత, పార్వతమ్మ ,ఈడిగి లక్ష్మమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

రేపటినుంచి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

వనపర్తి : జూన్ 20, 21 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై వనపర్తి జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులను సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎస్ రాజు, ఎం ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడు, ఎనిమిది వారాల నుంచి పని చేసినా, కూలీ డబ్బులు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టానికి అనేక రకాల తూట్లు పొడుస్తూ నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. భారత స్వాతంత్ర్యం నాటి నుంచి వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని 48 చట్టం ఉన్నా, గత పది సంవత్సరాల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీల వివిధ సమస్యలపై రెండు రోజుల పార్టీ శిక్షణ తరగతులకు రాష్ట్ర కేంద్రం, జిల్లా కేంద్రాల నుంచి సంఘం నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు వ్యవసాయ కూలీలు, సీనియర్ మేట్లు సంఘం జిల్లా, మండల నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

నీట్ అవకతవకలపై విచారణ చేపట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగా - వనపర్తి : నీట్ అవకతవకలపై న్యాయ విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 20వ తేదీన సీపీఐ(ఎం) నాయకులు ధర్నాలు ప్రదర్శనలు జిల్లావ్యాప్తంగా చేపట్టనున్నామని పేర్కొన్నారు. నష్టపోయిన విద్యార్థులకు న్యా యం జరిగేలా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మోడీ నాయకత్వం లోని బీజేపీ ఎన్డీఏ పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశపరీక్షల్లో అవకతవకలు లీకేజీలు సర్వసా ధారణంగా మారాయని విమర్శించారు. విద్యార్థుల జీవితాలు గందరగోళం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయ విచారణకు ఆదేశించాలనే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 20న జిల్లా కేంద్రాలలో అన్ని మండలలో నిరసనలు ప్రదర్శనలు చేయాలని పార్టీ కార్యకర్తలు నాయకులకు పిలుపునిచ్చారు.



సుస్థిర ఆహారపు అలవాట్లపై అవగాహన

నవతెలంగాణ - పెబ్బేరు

"సుస్థిర ఆహారపు అలవాట్లు" అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్‌రావ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలని ,మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకుని దురల వాట్లు మానుకోవాలని, సుస్థిర ఆహారపు అలవాట్లతో మంచి సమాజం నిర్మితమౌతున్నదని వివరించారు. కూరగాయలు, ఆకుకూరల తో పాటు పాలు,గుడ్లు తీసుకోవడం ద్వారా శారీరక బలహీనతను అదిగ మించవచ్చని సూచించారు. వనరులను అవసరం మేరకు వినియో గించు కోవాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, పుష్ప కుమారి, డీ. కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్ర విషాదం.. ఒకరి మృతి



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సాయ ంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యువకుడు చని పోయిన ఘటన చోటుచేసుకుంది. మృతికి సంబంధించి మృతుడి మి త్రుడు మోహన్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాన్ గల్ పట్టణం బీసీ కాలనీకి చెందిన ఐదుగురు మిత్రులు అందరూ కలిసి మంగళవారం మధ్యాహ్నం విహార యాత్ర నిమిత్తం జూరాల ప్రాజెక్ట సందర్శిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అక్కడే భోజనాలు ముగిం చుకుని సాయంత్రం తిరిగి వచ్చే సందర్భంలో నందిమల్ల గ్రామ సమీ పంలో రోడ్డు పై వెళుతున్న తమ కారు నెంబర్ ఏపీ 21 56472, గలది వాహ నం ఆకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తాపడడంతో.. అందులో ప్రయా ణి స్తున్న నలుగురు క్షేమంగా బయటపడినట్లు తెలిపారు. రోశన్న అనే యువ కుడు కారు కింద పడడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ యువకుడిని మి త్రులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు రోశన్న మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు అన్నలు, అక్క చెల్లెలు ఉన్నట్లు తెలిపారు. తండ్రివిష్ణు బట్టలఇస్త్రీ పని చేస్తూ ఉంటాడని ఆయన పేర్కొన్నారు.

రిషి హైస్కూల్ ప్రారంభం



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో రిషి హైస్కూల్ ప్రారంభో త్సవానికి ఎమ్మెల్యే చిట్టెంపర్ణికరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎమ్మెల్యే వెంబడి, నారాయణపేట డీసీసీ అధ్యక్షుల కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, మరికల్ మండల యూత్ అధ్యక్షులు కె ఆంజనే యులు, శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరన్న , నారాయణపేట జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య ,మరికల్ మండల సీనియర్ నాయకులు సూర్య మోహన్‌రెడ్డి , కేడీఆర్, రాఘవేందర్ , రామకృష్ణారెడ్డి , ట్రైసన్ రఘు, ఎంపీటీసీ సీమ గోపాల్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు రిషి హై స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వట్టి పుకార్లే తప్పా .. అందులో ఏమీ లేదు

నవ తెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి స్మశాన వాటిక దగ్గర బయలు పొలాల్లో అప్పట్లో స్మశాన వాటిక ఉండేది. ఇప్పుడు అక్కడ స్మశాన వాటిక లేకుండా దానికి 100 మీటర్ల దూరంలో వైకుంఠధామం అనేది ఉంది. కానీ అక్కడ బూర్చకుండగా ఇక్కడే బుడిచారు అని అనుమానాలతో గత మూడు రోజుల నుంచి ఈ సంఘటన వాట్సాప్‌లో వైరల్ గా మారింది. దీంతో జిల్లా అధికారులకు ఎక్కడో చంపుకొచ్చి శవాలు ఇక్కడ పూడ్చారని అనుమానంతో ఆ నోట ఈ నోట మారుమోగడంతో మంగళవారం ధరూర్ ఎస్సై ఆధ్వర్యంలో బొందలకాడ దగ్గర ఆ పూడికను బయటికి తీశారు. అందులో గత 10 సంవత్సరాల క్రితం కింద ధరూర్ మండల కేంద్రానికి చెందిన ఎవరు చనిపోయిన వారిని అక్కడే పాతి పెట్టేవారు. అదే విధంగా అయితే అవేవీ గమనించకుండా అక్కడ రెండు గొంతులు అనుమానాస్పదంగా కనబడడంతో ఎక్కడో చంపుకొని వచ్చి ఇక్కడ పూరి చేయాలని అనుమానంతో సమాచారం జిల్లా అధికారుల వరకు చేరింది. దీన్ని ఒక సవాలుగా తీసుకొని ధరూర్ ఎస్సై ఎమ్మార్వో ఆధ్వర్యంలో అట్టి శవాల గుంతలను తవి చూడగా అక్కడ ఏమి అనవాళ్లు లేకపోవడంతో అప్పట్లో బొందలకాడ దగ్గర అక్కడే పూడ్చా పెద్దలు చెప్పడంతో ఇవి పాతసేవమని ఒక పూరే రెండు ఎముకలు కనపడడంతో పాతసేవాలని అధికారులు ఏమీ లేదని ఇవి పాత శవాలు అని నిర్ధారించి అక్కడి నుంచి అధికారులు వెళ్లిపోయారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.. ఇక్కడ ఏమి జరుగుతుందని భయాందోళనకు గురయ్యారు .



వనపర్తి జిల్లా ఎప్పటికీ నా గుండెల్లో ..

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు

నవతెలంగాణ - వనపర్తి

ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు రావడం, వనపర్తి జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన బదిలీపై సూర్యాపేట జిల్లాకు కలెక్టర్ గా వెళ్తున్న తేజస్ నందలాల్ పవార్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా అధికారులందరూ కలెక్టర్ తో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలని సభా వేదికగా పంచుకున్నారు. వీడ్కోలు సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేసిన భావోద్వేగ ప్రసంగం అందరి దృష్టిని ఆకట్టుకుంది. తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అత్యున్నత స్థాయి సేవలు అందించాలని సూచించారు. ప్రతి అధికారి నిత్యం ఎంత మందికి సేవ చేసాం.. ఇంకా ఎంత మందికి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజా సేవ చేసే అవకాశం పొందిన మనం ఎక్కడి నుంచి వచ్చాము, ఇంకా





గమ్యాన్ని చేరుకునేందుకు ఎంత దూరం ప్రయాణించాలనే విషయాల్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి మనం తప్ప అతన్ని ఆదుకోవడానికి ఎవరూ లేరు అని భావించి సేవ చేయాలన్నారు. ఐ.ఏ.ఎస్ అధికారిగా ప్రజ లకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుం దని, అలాంటి అవకాశం తనకు వచ్చినందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాన్నారు. జిల్లా కలెక్టర్ గా వనపర్తికి వ చ్చిన తర్వాత పరిపాలనలో ఇక్కడి అధికారులు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజ లకు సేవ భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తు న్నానని తెలిపారు. భవిష్యత్తులో

తాను ఎక్కడ ఉన్నా వనపర్తి జిల్లా తన గుండెల్లో ఉంటుందని కంట తడి పెట్టుకున్నారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, తమ సిబ్బందితో కలిసి కలెక్టర్ దంపతులకు పూల బొకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, అదనపు ఎస్పీ రామదాసు, జడ్పీ సీఈఓ యాదయ్య, టీజీఓ అధ్యక్షులు సురేష్, టీఎన్జీఓ అధ్యక్షులు అశోక్, ట్రెసా అధ్యక్షులు మల్లిఖార్జున, అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చట్టాల అమలుపై మోటూరు ముద్ర

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- ఘనంగా కామ్రేడ్ మోటూరు హనుమంతురావు

నవతెలంగాణ - వనపర్తి

ఇటు అసెంబ్లీలోనూ అటు పార్లమెంటులను ప్రజలకు ఉపయోగపడే చట్టాలను తీసుకురావడంలోనూ, ఆ చట్టాలను అమలు చేయడంలోనూ కామ్రేడ్ మోటూరు హనుమంతరావు ముద్ర ఎప్పటికీ ఉంటుందని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. డి. జబ్బార్ అన్నారు. సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి అని, కమ్యూనిస్టు పార్టీ తీర్చిదిద్దిన వ్యక్తి ఆయన అన్నారు. ఆయన ప్రజా సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటులో పలు అంశాలపై చర్చించి ప్రజలకు ఉపయోగపడే చట్టాలు ఎన్నో ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. ప్రజాశక్తి సంపాదకులుగా ఉంటూ రైతు, కార్మికుల సమస్యలపై ప్రభుత్వ ని నిలదీస్తూ రాసేవారన్నారు. మితవాద, అతివాద పోకడల నుండి పార్టీని రక్షించుకోవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన నేత మోటూరు హనుమంతరావు గారని వారన్నారు. వారి స్పూర్తితో రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ విస్తరణకు కృషి చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి, నాయకులు ఉమా, సాయి లీల, బాల పేరు, పురుషోత్తం, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ చెత్త పన్నును తక్షణమే చేయాలి

– అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

నవతెలంగాణ - వనపర్తి

ప్రజలపై అధిక భారం వేసిన వనపర్తి మున్సిపాలిటీ, చెత్త పన్ను సేకరణ తక్షణమే ఎత్తివేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోని చెత్త సేకరి ంచాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరమని, ప్రజలు తమ ఇంటి టాక్స్ లో కట్టే పనుల్లోనే అన్నీ కలిపి ఉంటాయన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో కొత్తగా చెత్త పన్ను వేయడం దారుణమన్నారు. గత సంవత్సరముగా ప్రజల మీద పెట్టిన ఈ భారాన్ని తొలగించాలని గద్వాల కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని వనపర్తి లో కూడా చేసి అవస రమైతే మున్సిపాలిటీ ద్వారానే ఈ భారాన్ని భరిం చాలని నాయకులు తెలిపారు. గద్వాల పట్టణంలో



మున్సిపల్ చైర్మన్ కేశవ్ చెత్త పన్ను ఆపివేసి ప్రజలకు క్షమాపణ కోరాడన్నారు. చెత్త పన్ను సేకరణ చేయము అని ప్రకటన చేశారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు క్షమాపణలు చెప్పకున్నా సరేగాని ఈ భారాన్ని తొలగించాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో ... ఎల్ఓసీ చెక్కు కొండంత అండ



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎల్ ఓ సీ చెక్కు చికిత్సలో కొండంత అండగా ఉంటుందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాకమోని తిరుపతి అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయాన్ని గ్రామ యువ నాయకులు కొత్తపేట అర్జున్, సాతాపూర్ గ్రామ జూపల్లి యువసేన నాయకులు శివరాజేశ్వరరావు ఎక్సైజ్ ,పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం రూ.2,50,000. ఎల్ఓసీని సాంక్షన్ చేయించారు. ఇట్టి ఎల్ ఓ సీ ని సోమవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బాధితునికి కుటుంబానికి అందజేశారు. కుటుంబ సభ్యులు ఆపద సమయంలో తమకు సహాయం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వి. సత్యం, మాజీ ఎంపీటీసీలు నారాయణరావు, వెంకట స్వామి గౌడ్, నారాయణ రావు, యాపట్ల మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య, అర్జున్, జూపల్లి యువసేన నాయకులు పాల్గొన్నారు.

జోరుగా వినాయక విగ్రహాల తయారీ...

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని అమర చింత రోడ్డు నందు షిరిడీ సాయిబాబా ఆలయ సమీపంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పలువురు కార్మికులు ఆత్మకూరు పట్టణంలో గుడిసె వేసుకొని వినాయక విగ్రహా లను తయారు చేయడం ప్రారంభిం చారు.ఇట్టి వినాయక చవితి ఈ సంవత్సరం సెప్టెంబర్ 7న రానుంది, అనగా ఇంకా మూడు నెలల కాల పరిమితి ఉన్న ,ఇప్పటినుంచి నిర్మాణాలు చేపట్టడం ప్రారంభించారు. ఇట్టి నిర్మాణంలో దాదాపు 20 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దాదాపు 200 విగ్రహాలు తయారు చేయనున్నట్లు నిర్వాహకులు సునీల్ రామ్ లాల్ పేర్కొన్నారు. ఇట్టి నిర్మాణానికి మట్టితో కూడిన పౌడర్, మరియు కొబ్బరి పీచు తో నిర్మాణం చేపడుతున్నట్లు అయిన పేర్కొన్నారు. ఆ తర్వాత రంగులు వేసి అందంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టనునట్లు ఈ సందర్భంగా అయన పేర్కొన్నారు.

పదో తరగతి టాపర్స్‌కు సన్మానం



నవతెలంగాణ - ఊరుకొండ

క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో ఉరుకుంద మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తర గతిలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు మంగ ళవారం రూ.1,116/- నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, మెడల్, శాలువాతో సన్మానించారు. వారిలో డివిజన్ టాపర్ గా వచ్చిన సభా యాస్మిన్ 9.5 జీపీఏ మాదారం ఉన్నత పాఠశాల, ఉరు కొండపెట్ నుంచి నేహా తబసుము 9.3 జీపీఏ, ఊరు కొండ నుంచి మనీషా 8.8 జీపీఏ సాధించిన విద్యార్థులున్నారు. వీరికి నగదు బహుమతినీ దాత రఘుపతిపేట్ కు చెందిన క్లాస్ మేట్ క్లబ్ సభ్యులు ఆకుతోట రవికుమార్ అందజేశారు. జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసిం హారావు,ప్రధానోపా ధ్యా యులు బాల య్య, మురళీ మోహన్ గౌడ్, ఉపా ధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రంగ రాజన్, పర్వ తాలు,, సరళ,స్వస్థిత చంద్ర శేఖర్, వెంకటయ్య పాల్గొన్నారు.

స్పందన



ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాం..

- దేవాలయ భూములకు మళ్లీ టెండర్లు వేసేలా చూస్తా
- ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన ఊరుకొండ గ్రామ శివారులోని ఆలయ భూమి టెండర్లు సమాచారం లేకుండా వేశారని నవతెలంగాణ దినపత్రికలో.. 'గుట్టు చప్పుడు కాకుండా దేవాలయ భూమి టెండర్లు' అని రాసిన కథనానికి మండల ప్రజలు, భక్తులు, అధికరైతులు స్పందించి శనివారం తహసిల్దార్‌కు ఊరుకొండ గ్రామపంచాయతీలో ఎలాంటి నోటీసులు లేకుండా టెండర్లు నిర్వహించారని ఫిర్యాదు చేశారు. నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన దేవాలయ కార్యనిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి ఇరు గ్రామాల రైతులను, పెద్దలను ఆలయానికి పిలిపించి.. దేవాలయ భూమి టెండర్ల నోటీసు గ్రామపంచాయతీకి అందజేయలేదని, ఆయా గ్రామాల్లో దండోరా వేయించలేదని ఆ విషయంలో మా సిబ్బంది వల్ల పొరపాటు జరిగిందని తెలిపారు. టెండర్లు మళ్లీ నిర్వహించాలని కొంతమంది రైతులు, వివిధ గ్రామాల నాయకులు ఇచ్చిన సమాచారానికి స్పందిస్తూ.. ఇట్టి నివేదికలు దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు పంపించి.. సమాచారం లేకుండా నిర్వహించిన టెండర్లు రద్దుచేసి మళ్లీ టెండర్లు నిర్వహించేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమలో నాయకులు వీర స్వామి, యాదయ్య, మనోహర్ రెడ్డి, విజయుడు, సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆరిఫ్, ఆదినారాయణ, అంజి, తిరుపాల్, దేవాలయ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

డిజిటల్ తరగతుల దినోత్సవం



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో మంగళవారం బాలుర ప్రాథమిక పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డిజిటల్ తరగతుల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ బిగ్ స్క్రీన్ పైన ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ డిజిటల్ తరగతులు విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగపడతాయో వివరిస్తూ నూతన పాఠ్య పుస్తకాలు అన్నింటిలోనూ ప్రతి పాఠ్యాంశానికి సంబంధించిన క్యూఆర్ కోడ్‌లను ముద్రించడం జరిగిందని, క్యూఆర్ కోడ్లను ఉపయోగించి మొబైల్ లేదా ట్యాబ్ లేదా కంప్యూటర్ లేదా ప్రొజెక్టర్‌లలో ఏ విధంగా ఆ పాఠ్యాంశాల డిజిటల్ వీడియో పాటలను చూడాలో తెలియజేశారు. ఈ డిజిటల్ పాఠాలను ఉన్నత విద్యా వంతులు, సుదీర్ఘ అనుభవం కలిగిన విషయ నిపుణులు తయారు చేశారని, వీటిని విద్యార్థులకు చూపించడం ద్వారా పాఠాలను సులభంగా అవగాహన చేసుకుంటారని తెలియజేశారు. మెరుగైన ఫలితాలు సాధించడం కోసం విద్యారంగంలో, బోధనలో, మూల్యాంకనంలో కూడా సాంకేతికతను, డిజిటల్ పరికరాలను ఉపయోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిల్వ ఉన్న నీటిని తొలగించిన స్వీపర్

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఓపెన్ నీటి సంపును మంగళవారం నవతెలంగాణ విలేకరి సందర్శించగా చెత్తాచెదారం పేరుకుపోయి నీరు రోజుల తరబడి నిల్వ ఉండడంతో అపరిశుభ్రానికి లోనై దర్శనమిచ్చింది. ఎంఆర్ఓ కార్యాలయం సిబ్బంది దృష్టికి తీసుకుపోగా క్షణాల్లో స్పందించిన కార్యాలయం స్వీపర్ బాలస్వామి నీటి నిల్వను సంపు నుండి తొలగించి పరిశుభ్రంగా ఉండేటట్లుగా శానిటేషన్ పనుల్లో నిమగ్నమయ్యాడు. కార్యాలయం ఆవరణంలో ఉన్న ప్రజలు స్వీపర్ పనికి హర్షం వ్యక్తం చేశారు.

కార్మికులకు ఆటంకం కలిగిస్తే ఊరుకునేదే లేదు

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్
- రాజకీయ నాయకులు తమ బంధువర్గాన్ని హమాలీలుగా నియమించుకునే ఆలోచన విరమించుకోవాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు రాజకీయ నాయకులు అటంకం కలిగిస్తే ఉరుకునేదే లేదని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో పనిచేస్తున్న హమాలీలను సందర్శించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని చాలా కాలంగా రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటాల ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మొట్ట మొదట హమాలీ కార్మికులకు పని భద్రత లేకపోవడం ఆ పనికి తగ్గ ఫలితాలు రాకపోవడం అనేది చాలా విచారకరమైన విషయం. దానికి తోడు దేశనికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన నేటికీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇయ్యాల్సినటువంటి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ స్వయం ఉపాధి కార్యక్రమాలు చేసుకుంటున్నటు వంటి హమాలి కార్మికులకు పనులకు రాజకీయ నాయకులు ఆటంకం కలిగిస్తూ అనేక రకాల ఇబ్బందులను గురి చేసినటువంటి పరిస్థితిని కల్పిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేటలో మద్యం గోదాంలో హమాలీలుగా పని చేస్తున్నటువంటి 71 మంది హమాలి కార్మికులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని నడుములో మోకాళ్ళ, అరిగిపోయేలా పని చేస్తున్నప్పటికీ ఆశిస్తున్నటువంటి ఫలితం లేక పని భద్రత లేక హమాలీ కార్మికులు అనేక అవస్థలకు గురవుతున్నారు. అలాంటి వారి పట్ల స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ నాయకులు ఆ యొక్క పనిమీద కన్నేసి ఈ కార్మికులను తొలగించి వారి స్థానంలో రాజకీయ నాయకుల బంధు వర్గాన్ని నియమించే ఆలోచన ఎప్పటికీ నెరవేరదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు హమాలీలకు కార్మికులు ఓట్లు వేసి గెలిచిన రాజకీయ నాయకులే హమాలి కార్మికులకు వ్యతిరేకంగా నిలబడడం శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు.

మీకేమైనా చాతనైతే మీ ప్రభుత్వాలు గతంలో 75 సంవత్సరా లుగా హమాలిలకు ఇతర కార్మికులకు ఏ సౌకర్యాలు కల్పించలేదని ఆయన వాపోయారు. ప్రమాదాలు జరిగితే ప్రమాద నష్టపరిహారం చెల్లించలేదని సమగ్ర మైనటువంటి చట్టాన్ని తీసుకురావాలి. ఇంత చేతగాని పరిపాలన చేసినటువంటి రాజకీయ పార్టీల నాయకులు చేతగాని కార్మికుల మీద దాడుల అని ప్రశ్నించారు. కార్మికుల మీద మీ ప్రతాపం చూపించడం అది చాలా విడ్డూరపు సర్య అని అన్నారు. అనవసరమైనటువంటి ప్రయత్నాలను మానుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు జీవన్ రాజు ఆంజనేయులు మీదింటి రవి కృష్ణ శ్యామ్ జోగుశేఖర్ వున్నారు.

చెరువుల మట్టి తరలింపు పై అధికారుల చర్యలు శూన్యం..

నవతెలంగాణ-ఉప్పునుంతల



మండల కేంద్రంలోని పోల్కం చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా శనివారం మట్టి తరలించిన విధానాన్ని ఆధారాలు సేకరించి కథనాన్ని నవతెలంగాణ ఆదివారం పత్రికలో ప్రచురించగా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుండడం గమనార్హం..! మండలంలోని చెరువు నుండి అక్రమంగా తరలించిన మట్టి నిర్వాహకులకు ఇబ్బంది కలగకుండా రక్షణగా నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి రవాణా కొనసాగుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకుంటున్నాం ఈరోజు, రేపు చర్యలు అంటూ మండల ఇరిగేషన్ అధికారి ఏఈ అలివేలమ్మ రోజులు సాగదీస్తుండడం ఏకంగా ఫోను ఎత్తకపోవటం గమనార్హం. ఉద్యోగ అధికారులు బాధ్యతాయుతంగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మామూళ్ల మత్తులోనే పట్టించుకోవడం లేదన్నా విమర్శలు వినిపిస్తున్నాయి.

కుంటను తలపిస్తున్న మురుగునీరు

- దోమలు, దుర్వాసనతో ప్రజలు పరేషాన్
- మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు
- ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఈ దుస్థితి
- మురుగును నివారించాలి : ప్రజలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం అతి సమీపంలో కాంపౌండ్ వాళ్ళు పక్కన కాలి స్థలంలో మురుగు నీరు కుంటను తలపించేలా నిల్వ ఉండటంతో జూన్ నెలలో అధికంగా దోమల బెడద వల్ల అనారోగ్యానికి గురై 30 పడకల ప్రభుత్వ దావకానకు వచ్చే పేషంట్ల కు మురుగునీరు వల్ల దుర్వాసన, దోమలు, ఈగలు మురుగునీరు స్థావరంగ ఏర్పాటు చేసుకుని వృద్ధి చెంది రాత్రిపూట సైర విహారం చేస్తూ స్థానికుల నివా సంలోకి చేరి ప్రజలను రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు. దుర్గందంతో మండల కార్యాలయాలకు కార్యకలాపాలకు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, పలు గ్రామాల ప్రజలు నిత్యం వందల మంది కార్యాలయం చుట్టూ సొంత పనుల కోసం నడకదారిన, వాహనాలపై ప్రయాణిస్తూ మురుగునీటి పక్కనుంచి ఇటు అటు వెళ్తుంటారు. కానీ మండల కేంద్రంలోని ఉన్నత అధికారులు ఉన్న ఎవరు పట్టించుకోకపోవడం వీధుల పట్ల నిర్లక్ష్యానికి తావునిస్తుంది. మురుగు నీటిలో చెత్త చెదరం పేరుకపోయి నీటిలో లార్వా పుట్టలు పుట్టలుగా జీవిస్తూ వృధి చెందుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా నీటి నిల్వ లేకుండా తొలగించి, శానిటేషన్ చేసి లార్వాను నియంత్రించే విధంగా చొరవ తీసుకొని డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా నివారించాలని అధికారులను కోరుతున్నారు.



జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ప్రసన్న కుమారికి అందించారు. ఈ సందర్భంగా డి. ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్లకు 5 నెలల నుండి పెండింగ్ వేతనాలు రాక అప్పుల పాలై నానక అవస్థలు పడుతున్నారన్నారు. రెక్క ఆడితే గాని డొక్కాడని వారి బతుకులు దిక్కు తోచని స్థితిలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వర్కర్లకు సబ్బులు, బూట్లు, బ్లౌజులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు ఇచ్చి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించాలని లేకుంటే జులై నెల నుండి



నిరవధిక సమ్మె చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, మండల అధ్యక్షులు చంద్రయ్య, కార్యదర్శి కృష్ణయ్య, జటప్రోలు కారోబార్ కాజా, కాసిం, లక్ష్మి, శ్రీనివాసులు, కురుమయ్య, అలవేల, ఈశ్వరమ్మ, అమ్ములమ్మ, బాలరాజు, చెన్నమ్మ పాల్గొన్నారు.

20న జాతీయ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

- మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్
- 1 నుండి 19 ఏండ్ల వయసు గలవారు మాత్రలు వేసుకోవాలి

నవతెలంగాణ-బిజినేపల్లి



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజా ఆరోగ్య కార్యక్రమాన్ని ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ కొరకు 1 నుండి 19 ఏండ్ల వయసు లోపు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు బిజినపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజినపల్లి, లట్టుపల్లి వైద్య ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాభ్యాస సమయంలో శుభ్రత పాటించకుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు, కొంకి పురుగులు, ఎలికా పాములు తయారైతాయని, వాటిని నివారణకు ఆల్బెండజోలు మాత్ర విశేషంగా పని చేస్తుందన్నారు.

శరీరంలో నులి పురుగులు ఉండటం వల్ల విద్యార్థి ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక, శారీరక పెరుగుదల, చురుకు దనం మందగిస్తాయని, పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈనెల 20న గురువారం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో, గుర్తించిన బడి బయట ఉన్న వారికి ఆల్బెండజల్ మాత్రలు ఉచితంగా వేస్తామన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 20న హాజరుకాకుంటే తిరిగి 27న మాత్రల ఆట్టివారికి అందజేస్తామన్నారు. బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 7,656 మందిని గుర్తించామని, 32 పాఠశాలలు, 24 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ మాత్రలు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల ద్వారా అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాతనే మాత్రను స్వీకరించాలని సూచించారు.

బిజినపల్లి మండల కేంద్రం, వెలుగొండ, శాయన్‌పల్లి, పోలేపల్లి, ఇతర గిరిజన తండాలు, లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలోని మంగనూర్, గంగారం, గౌరారం, లట్టుపల్లి, ఎర్రకుంట తండా, ఇతర గిరిజన తండాలలోని అన్ని పాఠశాల, అంగన్వాడీ విద్యార్థులకు తప్పనిసరిగా వేస్తామన్నారు. కార్యక్రమానికి మండల పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు, సామాజిక నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి లట్టుపల్లి వైద్య ఆరోగ్య సిబ్బంది డాక్టర్ తేజస్విని, డాక్టర్ రవళి, డాక్టర్ రమ్య, ఆరోగ్య పర్యవేక్షకులు వై.శ్రీనివాసులు, అశోక్, కే.కిష్టమ్మ, రాణి, ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది యాదగిరి, నగేష్, ఆంజనేయులు, మంగ, పద్మ, బొజ్జమ్మ, ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరం భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

- దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్

నవ తెలంగాణ-అచ్చంపేట



శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర దేవస్థానం భక్తులకు మెరుగైన సదుపాయాలు వసతులు కల్పిస్తామని దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ తెలిపారు. మంగళవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. భవిష్యత్తు కాలంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా నిత్య అన్నదానానికి దాతల ద్వారా కొన్ని లక్షల రూపాయలు నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఉమామహేశ్వరం క్షేత్రంలో నిద్ర చేసే భక్తులకు ప్రత్యేకంగా ఉమా సదనంలో ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు దేవాలయ సిబ్బంది జవాబుతాతనంతో ఉండే విధంగా సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భక్తులు నిత్యాన్నదానం చేయడానికి 22 లక్షల రూపాయలతో హాలు నిర్మాణం, మరో 20లక్షల రూపాయలతో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు 800 నుంచి 1200 మంది భక్తులు నిత్య అన్నదానం చేస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు భోజనతో పాటు పప్పు, వంకాయ, ఆలుగడ్డ, కొబ్బరి పచ్చడి, టమాట చెట్నీ, ఇలా నాణ్యతగా ఆరు రకాల కూరగాయలు, పచ్చడిలు



భక్తులకు అందించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు, హైదరాబాద్ నల్గొండ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వచ్చి నిత్య అన్నదానం చేస్తున్నారు. భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ సహకరిస్తే.. రూ.50 లక్షలతో పంచలింగాల నిర్మాణం పూర్తి చేసి ఎమ్మెల్యే పేరు చిరస్థాయిలో గుర్తుండిపోయే విధంగా దేవాలయం అభివృద్ధి చేస్తానన్నారు.

20న నాగర్‌కర్నూల్‌లో ఉద్యోగ మేళ..!

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

ఎంప్లాయిమెంట్ కార్యాలయం నాగర్‌కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో 'వరుణ్ మోటార్స్, శ్రీ విజయ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్-హైదరాబాద్' వారి ద్వారా 150 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయుటకు ఉద్యోగ మేళ నిర్వహించబోతున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రాఘవేందర్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాను ఈ నెల 20 గురువారం, ఉదయం 10గంటలకు నేషనల్ ఐటీఐ కాలేజ్, బస్టాండ్ దగ్గర నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికోసం అభ్యర్థులు పదో తరగతి, ఐటీఐ ఆపై అర్హతలు కలిగి ఉండి, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఎన్నికైన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఇవ్వబడును. ఐటీఐ పూర్తి చేసిన వారికి హైదరాబాదులో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడు నని చెప్పారు. శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎన్నికైన వారికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నేరుగా ఉద్యోగం కల్పించబడునని తెలిపారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 9701200819, 9885462005 నంబర్లకు ఫోన్ చేసి ఎంప్లాయిమెంట్ కార్యాలయం నాగర్‌కర్నూల్ సిబ్బంది ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు.

వ్యాపారం చేసుకునే వారికి ఆన్‌లైన్‌లో బిడ్స్ నిర్వహణ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్ ఆవరణలో మెయిన్ రోడ్డుపై గల డాట్ దుకాణాల మొదటి అంతస్తులో వ్యాపారం చేసుకోబోయే వారికోసం ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ నిర్వహించబడుతున్నాయని డిపో మేనేజర్ తెలిపారు. బిడ్స్ ప్రారంభ తేదీ:12 జూన్ 2024, బిడ్స్ ముగింపు తేదీ:26 జూన్ 2024 సాయంత్రం 4గంటల వరకు ఆన్‌లైన్‌లో తీసుకొనబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు నాగర్‌కర్నూల్ డిఎం ఆఫీసులో గాని **http://tender. Telangana.gov.in** లో డౌన్‌లోడ్ చేసుకోగలరని తెలిపారు.

ఎమ్మెల్యే నిర్ణయం.. సంచలనాత్మకం

- విద్యార్థులకు ఎమ్మెల్యే కానుక హర్షదాయకం
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అభినందనీయం
- జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థలందరికీ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సొంత నిధుల తో జడ్చర్ల నియోజకవర్గంలోని 274 ప్రభుత్వ పాఠశాలలోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ షూలు పంపిణీ చేస్తానని తీసుకున్న నిర్ణయం సంచలనాత్మకం అని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు.

మంగళవారం అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే కానుక ఇవ్వడం హర్షదాయకమని.. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాదయాత్ర చేస్తూ జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులం దరికీ షూలు ఇప్పిస్తానని చెప్పినట్లుగా.. నియోజకవర్గంలోని 274 పాఠశాల లోని 53వేల పైచిలుకు విద్యార్థులందరికీ షూలు ఇవ్వడం.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని అభినందించారు. ఆగస్టు చివరిలోగా కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కమిటీలుగా వేసి ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సైజులు తీసుకొని విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తామని, స్నేహితుల సహకారంతో 20 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, తొందర్లోనే టీవీలను ప్రభుత్వ పాఠశాలల్లో అమర్చి విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి, ఆన్‌లైన్ క్లాసులు వినడానికి ఉపయోగపడేలా చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే చెప్పడం తెలంగాణ రాష్ట్రంలో జడ్చర్ల నియోజకవర్గంలోనే మొట్ట మొదటిదని అనిల్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సేవకే పరితపించే ప్రజానాయకుడు జడ్చర్ల సభ్యులు జనంపల్లి అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

నీట్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్
- పేపర్ లీకేజీపై మోడీ బాధ్యత వహించి బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నీట్ పరీక్షను రద్దు చేయాలని నిరసన చేశారు. ఈ సంద ర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన నీట్ పరీక్ష లీకేజీపై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితులపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతాయని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితం గా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరై న పద్ధతి కాదన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు



చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండ డం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దు చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. లేని పక్షంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో డీవైఎఫ్ఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బి.శివవర్మ, నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షు లు వర్ధం సైదులు, డీవైఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యద ర్శి అంజనేయులు, డీవైఎఫ్ఐ నాయకులు మహేష్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, బాలు, లక్ష్మణు, శివకుమార్, కార్తీక్, ప్రకాష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
బుధవారం | జూన్ 19, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గత కలెక్టర్ వల్లూరు క్రాంతి చేసిన అవినీతిపై కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత కలెక్టర్ బీ.ఎం సంతోష్‌కి మంగళవారం వినతి పత్రం అంద జేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కలెక్టర్‌గా పని చేసిన వల్లూరు క్రాంతి జోగులాంబ గద్వాల జిల్లాలో పలు భూ రికార్డులను అవకతవకలు చేసి అవినీతి పాల్పడడంతో కలెక్టర్ కార్యాల యంలో కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షా వలి ఆచారి , మాజీ ఆర్ డీ ఎస్ చైర్మన్ తనగల సీతారాంరెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సాకు, తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, జిల్లా అధ్యక్షులు వెంకటేశు ,రాష్ట్రయూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఫిరోజ్ , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



మల్దకల్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11:00 గంటల వరకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్(దృశ్యశ్రవణ) ద్వారా అవగా హన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుంచి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చే అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన ఎంపికపై అవగాహన కల్పించే గేయం, ఆరోగ్యవంతమైన వరి నారుమడి పెంపకం, తెగులు, సూచ నలపై డా . ఎల్. కృష్ణ వివరించారు.వర్షాధార మొక్కజొన్న పంటలపై తగు జాగ్రత్తలను డా . ఎం. నగేష్ కుమార్ తెలిపారు. సేంద్రియ వ్యవ సాయం , వరి పంటకి సెంద్రియ పద్దతులను ఎలావాడాలో రైతు కె . లావణ్య వివరించారు. శాస్రవేత్తలతో ముఖాముఖి చర్చ, రైతుల సూచ నలు ప్రతి స్పందన తదితర కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సంగీత లక్ష్మి, ఏఓ రాజశేఖర్, గద్వాల్ డివిజన్ వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కాగిత రహిత ..
కార్యకలాపాలను కొనసాగించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ కార్యాలయాలలో కాగిత రహిత (ఈ - ఆఫీస్) కార్యకలాపాలను కొనసాగించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్షా పట్నా యక్ అన్నారు. రెండు రోజుల క్రితం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ శిక్షా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్‌కు తమ తమ పేర్లు నిర్వహిస్తు శాఖల సంక్షిప్తంగా తెలిపారు. ఈ పరిచయ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు తమకు కేటాయించిన శాఖలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమ యంలో పూర్తి చేయాలని సూచిం చారు. గత కలెక్టర్ మాదిరిగానే తను కూడా అందరూ అధి కారుల సహ కారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చె ప్పారు. జిల్లా అధికారుల్లో చాలా మంది సీనియర్ అధి కా రులుఉండటంపరిపాలన పరంగా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇక నుంచి మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ ను పరిచయం చేసుకున్న జిల్లా అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి పనులు, ప్రభుత్వ లక్ష్యం, ప్రస్తుత స్థితిపై కలెక్టర్‌కు నివేదికలను సమ ర్పించారు. అలాగే నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ శిక్షా పట్నాయక్‌ను మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం ఇరువురు చర్చించి, జిల్లా లో ఉన్న పరిస్థితులపై కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్‌ఏవో నర్సింగరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఘన వీడ్కోలు ..



నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా రెండేళ్ల పాటు విధులు నిర్వర్తించి, జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకుని, ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐ.ఏ.ఎస్ ల బదిలీలలో భాగంగా పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్షను మంగళవారం నారాయణపేట జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం నారాయ ణపేటలోని కలెక్టర్ క్యాంపు(బంగ్లా) కార్యాలయంలో మక్తల్ ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి కలెక్టర్ కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అందించి సన్మాని ంచారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌ను సన్మానించి వీడ్కోలు పలి కారు. మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ రాంకిషన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, డీఆర్డీఏ రా జేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణమా చారి, డీ.పీ.ఆర్.ఓ ఎం.ఏ.రషీద్, మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, ఏ.ఓ. నర్సింగ్ రావుతో పాటు అధికారులు వెంకట్‌రెడ్డి, రంగారావు, దేవసేన, డీ.టీ.ఓ.యాదగిరి, పాల్, రాములు, జిల్లా అధికారులు తదితరులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వీడ్కో లు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున కలెక్టర్ మాట్లాడుతూ నారా యణపేట జిల్లా అభివృద్ధిలో రెండేళ్ల పాటు తనకు సహకరించిన జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులందరికీ ధన్య వాదాలు తెలిపారు. మనం చేసే వృత్తి ఏదైనా సరే నిబద్ధత, చిత్తశుద్ధితో చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఫీజులను నియంత్రించాలి : ఏఐఎస్ఎఫ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఉన్నటువంటి ప్రయివేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. గద్వాల జిల్లాలో ఉన్నటువంటి ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో అధిక ఫీజుల వసూలును నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . జిల్లాలో ఉన్న ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారనీ, దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే ఈ సమస్యలపై స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సొంతంగా పుస్తకాలు తయారు చేసి అధిక ధరలకు విద్యార్థులకు అమ్ముతున్నారని ఆరో పించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిం పులకు ఇబ్బం దులకు గురిచేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశా లలు, కళాశాలలపై వెంటనే కలెక్టర్ , విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలనీ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ డిమా ండ్ చేస్తున్నదని పేర్కొన్నారు. ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హనుమేశ్, నరేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల ప్రారంభం



ఊట్కూర్ : మండల కేంద్రంలో రిషి బ్రైట్ వారి నూతన ఉన్నత పాఠశాలను మంగళవారం మక్తల్ నియో జకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రారం భిం చారు. ఈ కార్యక్ర మంలో ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ , పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డి , కొక్కు శంకర్ , లింగం, అర్పత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ..

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఫార్మసిస్ట్‌పై సస్పెన్షన్ వేటు
- పేషెంట్లకు మెరుగైన సేవలు అందించాలి : కలెక్టర్

14 మందికి షోకాజ్ నోటీసులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేసే వైద్యులు , సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బీ. ఎం. సంతోష్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సునిశితంగా పరిశీలించి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్‌లు ఎంత మంది నిర్దేశిత సమయానికి వచ్చారని రిజి స్టర్‌లో పరిశీలించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూ టర్లు 14 మందితో పాటు మరో నలుగురు వైద్య సిబ్బంది గైర్ హాజరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రతిరోజు వారి హాజరు వివరాలను తెలిపే బయోమెట్రిక్ యంత్రంలో గల వారి వివరాలను ప్రింట్ తీసి ఇవ్వాల్సిందిగా ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ కు కలెక్టర్ ఆదేశించారు. విధులను సరిగా నిర్వహించని 14 మందికి షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఫార్మసి స్టోర్ తనఖీ చేసి స్టాక్ వివరాలు, రిజిస్టర్లు సరిగా నిర్వహించకపోవడం పట్ల ఫార్మసిస్టును వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కంటి వైద్య చికిత్సకు సంబంధించిన ల్యాబ్ ను పరిశీలించి, కంటి సమస్యలతో వచ్చే పేషెంట్లకు వెంటనే మెరుగైన చికిత్సలు అందించే విధంగా ఆపరేషన్ థియేటర్ ను జులై, 1 నుంచి పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 50 పడకల వార్డు లో పేషెంట్లను (పురుషులను) అందులోకి షిఫ్ట్ చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్స్ నమోదు వివరాలు తెలిపే రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా. నవీన్ క్రాంతి , వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

పేట డిపోలో లక్ష్మే.. లక్ష్యం : ఆర్టీసీ డీఎం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండులో మంగళవారం లక్ష లక్ష్యం కార్యక్రమాన్ని డీఎం లక్ష్మి సుధా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నారాయణపేట టీజీఎస్ ఆర్టీసీ బస్సు డిపో లో ఈ సంవత్సరం ఉగాది నుంచి ప్రారంభమైన లక్ష్మే లక్ష్యం ఛాలెంజ్ లో భాగంగా మంగళవారం లక్ష్మే లక్ష్యం జూన్ మాసంలో లోని నాటికలు, పాటలు, స్కిట్స్ కార్యక్రమంలో భాగంగా నాటికల ప్రదర్శన ఉద్యో గులచే నిర్వహించారు. ముఖ్యంగా లక్ష్మే లక్ష్యం చాలెంజ్‌లోని లక్ష్యసాధన ఆవశ్యకతను డిపో ఉద్యోగు లందరికీ తెలియజేస్తూ లక్ష్మే లక్ష్యం మన అందరి లక్ష్యం అనే నాటికను నారాయణపేట బస్టాండ్‌లో నిర్వహించారు. అధిక ఆదాయం తీసుకు వచ్చే మా ర్గాలను సూచనలను డ్రైవర్లు, కండక్టర్లు ప్రదర్శిస్తూ తోటి ఉద్యోగులకు తెలిపారు. లక్ష్మే లక్ష్యం మే నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఆర్టీసీ సిబ్బంది పిల్లలకు బహుమతులను అందజేశారు. దీంతో పాటు మే నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్లకు, మెకానిక్‌లకు ప్రగతి చక్రం అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మీ సుధ, అసిస్టెంట్ మేనేజర్ అలివేలమ్మ, మెకానికల్ ఇంజినీర్ చంద్రనాయక్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సరోజ, ఎంవిఆర్ రెడ్డి, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు , ఆఫీసు సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడులలో మంగళవారం రూ.6,67,075ల విలువజేసే అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు.జిల్లా కేంద్రంలో నారా యణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీ సులు, సంయుక్తంగా పలు కిరాణా షాపులలో దాడులు నిర్వహించి అంబర్, జర్ద, గుట్కా ప్యాకె ట్లను, పాన్ మసాలా, పొగాకు జర్దా కలిపి అమ్ముతున్నరన్న పక్కాసమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి పట్టు కున్నారు.

పట్టుబడ్డ వారి వివరాలు..

అశోక్ పసారి కిరాణం గోదాంలో రు.6,44,865 విలువ గల గుట్కా పట్టివేత. కే.వెంక ట్రాములు కృష్ణయ్య కు చెందిన కృష్ణ కిరణ షాపు లో రు.13,090 విలువ గల గుట్కా పట్టివేత. నజీర్ అహ్మద్ తండ్రి అబ్దుల్‌కు చెందిన కిరాణ షాపులో రు. 9120 విలువగల గుట్కాలు, విమల్, టొబాకో పోలీ సులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా నారా యణపేటఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లను అక్రమంగా కిరాణంలో నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున ఎస్ఐ పంచనామా అనంతరం సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు.. ముగ్గురు వ్యక్తులపై కేసులు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంబర్ జార్ధ, గుట్కా లను నిషేధించినందున వాటిని ఎవరు కూడా రవాణా చేయడం గాని, నిల్వ ఉంచడం గాని, ప్రజలకు అమ్మడం గాని చేయరాదని పేర్కొన్నారు. అలా చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ హెచ్చరించారు.

తీలేరు పంప్ హౌస్ నుంచి..
కోయిల్ సాగర్‌కు నీటి విడుదల



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని, తీలేరు గ్రామ సమీపం దగ్గర గల తీలేరు పంప్ హౌస్ నుంచి కోయిల్ సాగర్ జలాశయానికి మంగళవారం నారా యణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి నీటి పంపింగ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వర్షాకాలం ప్రారంభం అవుతుండగానే మహారాష్ట్ర కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు జూరాలకు నీళ్లు వస్తున్నాడంతో ముందస్తుగానే కోయిల్ సాగర్ కు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు అన్నదాతలకు పంటలు పండించు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, తీలేరు గ్రామ మాజీ సర్పంచి రేవతమ్మ, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్, యూత్ అధ్యక్షులు కే అంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, నారాయ ణపేట జిల్లా ఓబీసీ అధ్య క్షుడు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల సీనియర్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, తీలేరు ఎంపీటీసీ సునీత, కేడిఆర్, రాములు, జీ. గోవర్ధన్, బైసన్ రఘు, ఎంపీటీసీ సీమ గోపాల్, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ , రాఘవేందర్, అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళ వినీతమ్మ, నాయకులు, కాంగ్రెస్ మండల, వివిధగ్రామాల, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి : ఎంఈఓ



నవ తెలంగాణ - ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఉండవల్లి మండల పరిధిలోని బైరాపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. పలు విష యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థుల సంఖ్య పెంచి విద్యాభివృద్ధికి పాటుపడాలని కోరారు. తరగతి గదిలోనే విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి ఉత్తీర్ణతలో మంచి మా ర్కులు సాధించడంతో ఉపాధ్యాయులను అభినం దించారు. ఇంగ్లీష్ మీడియం బోధనలు అర్థమయ్యే విధంగా విద్యార్థులకు బోధిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ,రామకృష్ణ , భాష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రూప్- 2 అభ్యర్థులకు గ్రాండ్ టెస్టులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆగస్టు, 2024 మాసంలో నిర్వహించే టీజీపీఎస్సీ గ్రూప్ -2 గ్రాండ్ టెస్టులను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఈ నెల 19 నుంచి వచ్చే నెల 5 తేదీ వరకు ఆన్లైన్ వెబ్సైట్ www tgbc-studycrcle.cgg.govt.in దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. తెలం గాణ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 4 గ్రాండ్ టెస్ట్‌లు జూలై 8వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేపర్-1 ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-11 మధ్యాహ్నం 1:30 నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు బీ.సీ స్టడీ సర్కిల్ జోగు లాంబ గద్వాల జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వివరాలకు ఫోన్ నెంబర్: 08546-293022 సంప్రదించాలని కోరారు.

రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

- సింగల్ విండో చైర్మన్ ఎస్. తిమ్మారెడ్డి

మల్దకల్ : రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సింగల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్. ఎన్. ఆర్ 30 కేజీల బ్యాగు రూ. 1094 /టి. పి. టి 150 కేజీల బ్యాగు రూ.1083 రూపా య లకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి విత్తనాలు అవసరమైన రై తులు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, భూమి పాస్ బుక్ జిరాక్స్ కాపీలు తీసుకుని మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాల యాన్ని సంప్రదించాలని కోరారు

ఘనంగా గజలేశ్వరి మాత జాతరోత్సవాలు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ వీధిలో వెలసిన గజలేశ్వరీ మాత జాతరోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం భక్తులు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమ ర్పించి తమతమ ముక్కుబడులను చెల్లించుకున్నారు. మేక పొట్టేలు, కోళ్లతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. పట్ట ణంలోని బహర్ పేట వీధికి చెందిన భక్తులు బోనాలతో పురవీధుల గుండా ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం గజేలేశ్వరి మాత ఆలయం వరకు పూనకాలతో బయలుదేరి వెళ్లి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

ఘనంగా ..మారెమ్మ బోనాలు

మక్తల్ : మక్తల్ మండలం లోని దండు గ్రామంలో మారెమ్మ బోనాల పండుగను మంగ ళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియో జకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయ కులు ,కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘన నివాళి

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ తండ్రి బండారి తూమ్ దుబ్బన్న వయసు(70) కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో గత 18 రోజుల నుంచి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న జోగు లాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్య క్షులు వరలక్ష్మి వెంకట స్వామి గౌడ్ , బండారి తూమ్ డేవిడ్ మాదిగ నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించి, మనోధైర్యం కల్పిం చారు. అనంతరం అంత్యక్రి యల కు రూ. 3వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే మాజీ సర్పం చుల సంఘం అధ్యక్షుడు హను మంతు నాయుడు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.